కళ్యాణ మండపం చాలా సందడిగా వుంది. పెళ్లిళ్ల చేసుకోవడానికి అనువుగా కట్టిన ఆ కళ్యాణ మండపం నిజానికి పెళ్లిళ్ల సీజన్‌లో ఎప్పుడూ సందడిగానే వుంటుంది.

# మగజాతికి మరోపేరు



మల్లాది వెంకట కృష్ణమూర్తి

కళ్యాణ మండపం ఎల్కట్రిక్ దీపాల తోరణాలతో, ఆరీ, వెలిగీ చేసే రంగు రంగుల చిన్ని చిన్ని బల్బులతో చక్కగా అలంకరింపబడింది. ఒక్క కళ్యాణ మండపం మాత్రమేకాదు. దానిముందు వున్న రోడ్డు రోడ్డంతా దీపాలు పెట్టి అలంకరించారు.

పందిరి స్తంభాలకు కట్టిన లౌడ్ స్పీకర్ల లోంచి సినిమా పాటలు వినిపిస్తున్నాయి గట్టిగా. అంతటా ఉత్సాహం, ఆనందం, కోలాహలం.

ఆ ఉత్సాహంలో, సంతోషంలో హడావిడిగా తిరుగుతోంది జ్యోత్స్న 'పెళ్లికూతురులా వుంది యీ పిల్ల కూడా లక్షణంగా' అని పెద్దవాళ్లు అనుకున్న, పిల్లల జాబితాలో జ్యోత్స్న పేరు మొదట వుంటుంది తప్పకుండా.

'ఫర్వాలేదు యితగాడికి పిల్లనివ్వచ్చు' అనుకునే పెళ్లి కావాల్సిన కుర్రకారు జాబితాలో చేరినవాడు జగ్గయ్య

జగ్గయ్యకి పెళ్లంటే, పెళ్ళిలో జరిగే వేడుకలంటే, ముఖ్యంగా పెళ్లికి హాజరయ్యే పెళ్లి కావాల్సిన పిల్లలంటే ఎంతో సంబరం. వీలైనంతవరకు పెళ్లి పిలుపు వస్తే వెళ్ళకుండా వుండడు జగ్గయ్య

జగ్గయ్య దృష్టి నాకర్షించిన అమ్మాయిలలో ప్రథమురాలు జ్యోత్స్న

"హలో. పెళ్ళికొడుకు తరఫా మీరు ?" అడిగాడు జగ్గయ్య జ్యోత్స్నని పలకరింపుగా.

తలవూపింది జ్యోత్స్న జవాబుగా, అతని వంక చూసి

"నేను పెళ్ళికూతురు తరఫున వచ్చాను." చెప్పాడు జగ్గయ్య చిన్నగా నవ్వి

అంతకు ముందునుంచే గమనిస్తోంది జ్యోత్స్న జగ్గయ్యని తన వంకే దొంగ చూపులు చూస్తూ, తన వెనకే తిరుగుతున్నాడు అలాంటి చూపులూ, చేష్టలూ జ్యోత్స్నకి అంతకు ముందు అనుభవమే అయినా, ఈ సారి కొత్తగా వుంది ఎందుకో

జగ్గయ్య కావచ్చు కారణం

సరిగ్గా దువ్వుకోకుండా చిందరవందరగా నుదురుమీద పడేజుట్టు, లోతుకళ్లు, అందమయిన ముఖం, మిలటరీ మీసాలు, తెల్లటి బట్టలు - అన్నిటినీ మించి అలా చూసీ చూడనట్లు దొంగతనంగా చూసే చూపులు

జగ్గయ్య జ్యోత్స్న కళ్లకి యింకా అందంగా కనిపించాడు. "ఎలిజిబుల్ బేచులర్' అని తెలిసాక.

"పెళ్లికొడుకుకు మీరేమవుతారూ" అడిగాడు జగ్గయ్య జోత్స్న పూలబుట్టతో ఎదురుపడగానే.

"కజిన్‌ని"చెప్పింది జ్యోత్స్న.

"మీ కంఠం ఎంతో బావుంటుందండి"

[సిగ్గు పడ్డది...మురిసిపోయినట్లు మొహం పెట్టి.]

"మీ పేరు ?"

దండు వెంకట సుబ్బయ్య—యెండలూరు

మా పాపకు 2 నెలల వయస్సు మలద్వారము సరిగా లేనందువల్ల రాత్రులందు ఏడ్చుచున్నది ఆపరేషన్ ద్వారా దీనిని నివారించవచ్చునా?

★ పుట్టినప్పుడే మలద్వారము సరిగా ఏర్పడక పోవటం వల్ల ఇలా జరుగుతుంది. మలం పోవటానికి అవరోధం ఏర్పడటం వల్ల మలవిసర్జన సమయంలో నెప్పి కలిగి పిల్లలు ఏడవటం జరుగుతుంది

కొందరు పిల్లలకి అసలు మలద్వారమే వుండదు. అలాంటప్పుడు మలం జననేంద్రియాల గుండా రావటం సహజం.

ఈ రోగం వున్నవారికి, సైలోటమన్, శస్త్ర చికిత్స అవసరం ఏమీ ప్రమాదం లేదు.

వి. దేవి—తాడేపల్లిగూడెం

నా వయస్సు 20 సం॥. నేను 5సంవత్సరము లుగా తలపోటుతో బాధ పడుతున్నాను. కంటి డాక్టరును చూడగా ఏమీ దోషం లేదని అన్నారు. చాలా మందులు వాడాను. ఫలితము లేదు తలపై భాగము నొక్కి తే నొప్పిగా ఉంటుంది. జుట్టు రాలి పోవటం తల బరువుగా ఉంటుంది

★ సైనసైటస్ అనేరోగం వున్నప్పుడుతరచూ ఇలా జరుగుతుంది. మనలో చాలా మందికి తల నెప్పి వున్నప్పుడు కంటికి సంబంధించిన రోగం అనే ఆలోచన రావటం జరుగుతున్నది. తలనొప్పికి చాలా కారణాలు వున్నాయి

ఇ. ఎన్. టి. వైద్యులు సంప్రదించి తగిన వైద్యం చేయించుకోవాలి ఎక్కువ అలసటం, పోషక పదార్థాలలోపం దృష్టిలోపం, ఇలా తరచు తలనెప్పి రావటానికి కారణాలు.

సైనసైటిస్ వున్నవారికి ముఖముమ ఎక్స్—రే తీయుటం వల్ల రోగ నిర్ధారణ జరుగుతుంది.

వి. రామిరెడ్డి—మంగలపూరు

నాకు మందకొడితనం, గొంతు బొంగురు పోవటం జరుగుతున్నది. డాక్టర్లను కలుసుకోనగా నాకు హైపోథైరాయిడిజం అనే వ్యాధి ఉన్నదని అన్నారు. నాకు ఇస్నోఫీలియా 31% ఉన్నది. మందులు వాడాను కానీ ఫలితము లేదు

★ హైపోథైరాయిడిజం వున్నవారికి వైద్యుల పర్యవేక్షణ క్రింద థైరాక్సిన్ మాత్రలు వాడాలి. ఇలా కొన్నేళ్ల పాటు వాడవలసి వుంటుంది. ముందుగా రోజుకి 30 మి. గ్రా. తర్వాత రోజుకి 10 మి. గ్రా. వాడాలి.

మల పరీక్ష చేయించటం వల్ల ఈ ఇస్నోఫీలియాకు కారణాలు తెలుస్తాయి మలంలో క్రిములు వున్నప్పుడు, వాటికి మందు వాడటం వల్ల అది తగ్గే అవకాశం వున్నది. ఇలా లేకపోతే శరీరంలో ఏవైనా ఇతర కారణాలవల్ల అలర్జీ ఏర్పడితే వాటికి చికిత్స చేయించుకోవాలి.

---

"జ్యోత్స్న."

"కథల్లో లాగా మాట్లాడుతున్నాననుకోకండి. మీపేరు బావుంది. మీకు తగిన పేరు"

"థాంక్స్" సిగ్గుపడ్డాది.

ఎంతో సంతోషం కలిగించాయి జగ్గయ్య మాటలామెకు.

"అన్నీ నేనే అడుగుతున్నాను. మీరేం అడగదలచుకోలేదా నా గురించి?" నవ్వి అన్నాడు జగ్గయ్య కాస్సేపాగి.

"పేరు?" అడిగింది జ్యోత్స్న

"క్షమించండి. మీ పేరంత బాగుండదు. జగ్గయ్య."

"పూల కోసం ఎదురు చూస్తుంటారు. నే వెళ్ళాలి."

జ్యోత్స్న పూలబుట్టతో వెళ్ళిపోయింది.

పెళ్ళి జరిగేచోట నిజంగా అద్భుతంగా వుందనిపించింది వయసులోని వాళ్ళందరికీ సమయానికి అందే కాఫీ గ్లాసులు, కోకో కోలాలు, ఓ మూల గదిలో, కావల్సిన వాళ్ళకి రహస్యంగా ఏర్పాటు చేసిన రమ్, పట్టు చీరెలు, ఫుల్ వాయిల్స్, నైలెక్సుల జగ్గయ్యకు తెలియని మరికొన్ని ఇతర వెరైటీ చీరలలోని అమ్మాయిలు.

ఆ హడావిడిలో, సందడిలో వెతికి పట్టుకున్నాడు జ్యోత్స్నని అరగంట తర్వాత మళ్ళీ

"హలో" నవ్వాడు.

"హలో" [illegible]ంది.

"ఇందాక ఒకటి అడగడం మర్చిపోయ్యాను."

"అడగండి"

"మీ వయసు ?"

"ఎందుకు అలా అడిగారు ?"

"నాకు ఇరవై అయిదు నడుస్తోంది."

"... ..."

"మీకు పందొమ్మిది దాటదని నా అంచనా, ఇంకా బి. ఏ. పూర్తి కాలేదు కాబట్టి. అంటే షుమారుగా ఏడేళ్ల తేడా...."

ఏమిటన్నట్లుగా చూసింది జ్యోత్స్న జగ్గయ్య కళ్లలోకి, కొద్దిగా వింతగా.

"నేను కలకత్తాలో ముఖర్జీ అండ్ బెనర్జీ కంపెనీలో సూపర్ వైజర్‌గా పనిచేస్తున్నాను. సెలవు మీద వచ్చి వారం అయింది. ఈ పెళ్లికి రావటం నా అదృష్టం అనుకుంటున్నాను ఇప్పుడు."

జ్యోత్స్న మనసుకు ఎక్కింది అసలు సంగతి. జగ్గయ్య దేన్నిగురించి ఇదంతా చెప్తున్నాడో ఊహించుకోగలిగింది కొంతదాకా

"మీరు నిజంగా బావుంటారు."

జ్యోత్స్న బుగ్గలు ఎరుపెక్కాయి సిగ్గుతో కళ్ళు దించుకుంది వెంటనే, కాలి బొటనవేలితో నేలని రాస్తూ.

"జ్యోత్స్నా. మీ అమ్మ పెట్టె తాళం చెవులకోసం వెదుకుతున్నారు ఇందాకటినుంచి త్వరగా వెళ్ళు." ఎవరో వచ్చి చెబితే జ్యోత్స్న అయిష్టంగానే కదిలింది విడిదివైపు.

విడిదివైపు వెళుతూ ఆలోచిస్తూనే వుంది జగ్గయ్య గురించి. ఎందుకలా వివరాలు చెప్పాడు? ఎందుకు తన వివరాలు తెలుసుకున్నాడు?? పూరికే అయివుండదు.

బహుశ తను నచ్చివుండచ్చు. తనని పెళ్ళి చేసుకుందా మనుకుంటున్నాడేమో ?

గుండె ఝల్లుమంది. మనసు ఆనందంతో గెంతులు వేసింది. అవును అదే అయివుండచ్చు. బావున్నాడు అనుకుంది.

తొమ్మిదికి అయిదు నిముషాలుండనగా మళ్ళీ కలిసాడు జగ్గయ్య జ్యోత్స్నని.

"నేను బి. ఏ. చదువుతున్నానని మీకు ఎవరు చెప్పారు ?..." అడిగింది జ్యోత్స్న జగ్గయ్యని, తల వంచుకునే.

"మీరు కవయిత్రి అని కూడా తెలుసు. మీ కథలు అయిదారు ప్రచురితమయ్యాయని, ఓ నవల వ్రాస్తున్నారని విన్నాను."

"ఎందుకు తెలుసుకున్నారు ఈ వివరాలన్నీ ?"

"వెళ్ళేలోపల చెప్తాను రాత్రి రెండు గంటలకి కదా ముహూర్తం అప్పటిదాకా మనం చాలాసార్లు ఇలా కలుసుకోవచ్చు."


"మీకు వదినే చెప్పివుండాలి ఈ సంగతులన్నీ"

"మీ కథ 'తీరిన కోరిక' చదివాను [illegible]వుంది. నేను మీ ఫాన్‌నైపోయాను."

"థాంక్స్ ఈ వారమే ప్రచురించారు."

"బట్టలు [illegible]రే సెలెక్ట్ చేసుకుంటారా?"

"అవును. ఏం ?"





## మగజాతికి మరోపేరు

"పొగడ్త కాదు. నిజంగా ఎక్సలెంట్ టేస్ట్ మీది."

"మీరు నాచేత చాలాసార్లు థాంక్స్ చెప్పిస్తున్నారు."

"మీకు ఆ అర్హత వుంది చాలా విషయాల్లో. కాని నాకు లేదు."

"నేనలా అనుకోను."

"వుదాహరణకి మీరే చాలా బావుంటారు నాకన్నా. మీకున్న అందంలో కనీసం పదో వంతయినా మా అమ్మకి వుండి వుంటే నేను మరీ ఇంత అధ్వాన్నంగా వుండేవాడిని కానేమో ?"

మరోసారి గుండె ఝల్లుమంది జ్యోత్స్నకి. గుండెలో వెయ్యి కోకిలలు కూసినట్లనిపించింది. ఎంతో హాయిగా అనిపించింది. హుందాగా ఫీలయింది.

"మీరూ బావుంటారు" అని "థాంక్స్ ఫర్ ది కాంప్లిమెంట్, ఎనీ వే," అనుకుంది లోపల.

"మీరేమనుకోకపోతే ఓ చిన్న రిక్వెస్టు"

"చెప్పండి."

"ఏమీ అనుకోకపోతేనే."

"చెప్పండి. ఏమీ అనుకోను."

చేతి గడియారంవంక చూసుకుని అన్నాడు జగ్గయ్య నెమ్మదిగా.

"ఇంకో పావుగంటలో సినిమా మొదలవుతుంది. కలిసి వెళదామా ?"

"అమ్మో! పెళ్లి వదిలేసి మీతో సినిమాకి వస్తే ఇంకేమయినా వుందా ?"

"దగ్గరలోనే అరడజను సినిమా థియేటర్లదాకా వున్నాయి. ఓ సెవెంటీ ఎం. ఎం. ఎయిర్ కండిషన్డ్ థియేటర్ కూడా వుంది. ఓ అర గంట చూసి వచ్చేద్దాం సినిమా. ఎవరికీ అనుమానం రాదు. "పైగా మీరు రచయిత్రి కదా... కాదనకండి."

వెళ్దామంది మనసు.

వద్దంది బుద్ధి.

"సారీ. మరోసారి ఎప్పుడైనా."

"ప్లీజ్. పోనీ ఓ పావుగంటసేపు చూసి వచ్చేద్దాం చాలు...మనం చాలా మాట్లాడుకోవచ్చు ఫ్రీగా."

పావుగంటలో ఏంమునిగి పోతుంది అన్నది వయసు.

పావుక్షణమయినా సరే. వరాయి

దేహపుష్టికి ఆరోగ్యానికి
కుండీల - డి గోపాలాచార్యుల వారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
ప్రైవేటు లిమిటెడ్
మద్రాసు—17

## మగజాతికి మరోపేరు

మొగాడితో వెళ్ళకూడదు ఎంత మాత్రం అన్నది జ్ఞానం.

"సారీ. మిమ్మల్ని డిజపాయింట్ చేస్తున్నాను" అన్నది జ్యోత్స్న.

"ఈ విధంగానైనా థాంక్స్ చెప్పుకునే అవకాశం వస్తుందనుకున్నాను." అన్నాడు జగ్గయ్య నవ్వి

పెళ్ళి పందిరిలో, కల్యాణ మండపంలో తిరుగుతున్న జ్యోత్స్న మనసంతా జగ్గయ్య మీదే వుంది. తనకి భర్తగా అన్నివిధాలా నప్పుతాడా లేదానని చూసుకుంటోంది రహస్యంగా.

అర్ధరాత్రి ఒంటిగంటకు మందుసామాను కాల్చారు. దీపావళి సామాను అంతా—చిచ్చుబుడ్లు, తారాజువ్వలు, విమానాలు, కాకరపువ్వత్తులూ.

"ఎలా చేస్తున్నాం పెళ్ళి?" నోస్యంగా అడిగాడు జగ్గయ్య జ్యోత్స్నని.

"ఏర్పాట్లేం బాగాలేవు." క్రాంటెగా అన్నది జ్యోత్స్న.

"ఎక్కడ తక్కువయ్యాయో చెప్పండి. చిటికెలో మీకేం కావాలంటే అది తెప్పిస్తాను వెంటనే."

"ఏదీ. ఓ చిచ్చుబుడ్డి నా చేత కాల్పించండి చూద్దాం." నోటికి వచ్చింది అనేసింది జ్యోత్స్న.

నిజంగానే ఓ పెద్ద చిచ్చుబుడ్డి తెచ్చాడు జగ్గయ్య క్షణాల్లో.

"కాల్చండి" అన్నాడు కాకరపువ్వత్తు అందించి.

"ఛ. తమాషాకి అన్నాను" సిగ్గుపడింది జ్యోత్స్న.

"తమాషాకే కాల్చండి"

చిచ్చుబుడ్డి అంటించింది జ్యోత్స్న. అది కాలిపోయ్యాక అన్నాడు జగ్గయ్య నవ్వుతూ.

"మీ పెళ్ళికి ఇంకా పెద్ద చిచ్చుబుడ్లు తెప్పిస్తాను.

"మీకు ఎలా తెలుస్తుంది నా పెళ్ళి ఎప్పుడూ, ఎక్కడ అవుతుందో ?"

"తెలుస్తుంది ?"

"తెలియదనుకుందాం"

"తెలియకపోతే మీ పెళ్ళి కానే కాదు."

"అంటే ?"

"అంటే నేను లేకపోతే మీ పెళ్ళి అసలు జరగదు."

"అంత నిక్కచ్చిగా ఎలా చెప్పగల్గుతున్నారు."

"నా మనసు ఇంకా అర్థం కాలేదా జ్యోత్స్నా ? రచయిత్రివి కదా. నా నోటితో చెప్పిద్దామనుకుంటున్నారా?"

"కాదు."

"మీరూ ఆలోచించుకోండి. మామూలు ఆచారాల ప్రకారం పెద్దవాళ్లతో ప్రారంభం అవుతాయి ప్రయత్నాలు. కలకత్తా వెళ్ళగానే మా నాన్నకి ఉత్తరం వ్రాస్తాను మీగురించి'

సిగ్గుతో మొగ్గయిపోయింది జ్యోత్స్న

35 సం॥ అనుభవం
వరిబీజము బుడ్డలు బీజకుట్టు
మొదలగు వ్యాధులకు ఆపరేషన్
లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును
రావ్ అండ్ కో ఆసుపత్రి
గౌలిగూడ సిటీ బస్ డిపో ఎదురు,
రామ్ మందిర్ రోడ్, హైదరాబాద్-12 ఆ.ప్ర.
ఆఫీస్ ఫోన్: 42870 ఇంటి ఫోన్: 38544


దీర్ఘ రోగులకు ఉత్తమ వైద్యము



వపుంసకత్వము, శుక్లనష్టము, హస్తప్రయోగము, అసంతృప్తి ఉబ్బసము (దమ్ము), బోదకాళ్ళు, చెవుడు, కడుపునొప్పి, కుష్టు చర్మవ్యాధులకు పోస్టులు ద్వారా కూడా వైద్యము చేయబడును.

శ్రీ బాలాజీ వైద్యశాల, డా. దేవర,
టి. బి. రోడ్, పోస్ : 551. తెనాలి,
బ్రాంచి 9—డి, శివాజీస్ట్రీట్, మద్రాసు—17.

HOMA
హోమా ఇంటి పరికరాలు



బెల్డేసన్సు
ADWAVE-M 1488

పెళ్ళి అయిపోయింది. 'వీడ్కోలు' చెప్పి వెళ్ళిపోయాడు జగ్గయ్య, జ్యోత్స్నకి.

రెండు రోజుల తర్వాత జ్యోత్స్న విజయవాడనుంచి బయలుదేరింది తమ వూరు, బందరుకు.

వెళ్ళబోయే ముందు జ్యోత్స్న ఈడుదే ఓ బంధువుల అమ్మాయి చెప్పింది జ్యోత్స్నతో. పెళ్ళిలో వాళ్ళపరిచయం ఇంకా ఎక్కువవటం వల్ల చాలా విషయాలు మాట్లాడుకుని మరింత దగ్గరయిపోయారు.

"పెళ్ళిలో నీ చేత చిచ్చుబుడ్డి కాల్పించి నతను మంచివాడు."

"ఎవరు ?"

"జగ్గయ్య అతని పేరు."

"మంచివాడా? ఏం ?"

"మంచివాడే అనిపించింది. ఎంతో మర్యాదగా మాట్లాడాడు."

"నీతోనా ?"

## మగజాతికి మరోపేరు

"ఊఁ"

"ఏమని ?"

"అతను బావున్నాడు కదూ ?"

"అవును. బావున్నాడు."

"ఏమన్నాడో తెలుసా ?" నా అందంలో పదో వంతయినా వాళ్ళమ్మకుంటే అతను బావుండేవాడట. ఎంతమంచి కాంప్లిమెంట్!"

కొన్ని క్షణాలు ఆలోచించి అడిగింది జ్యోత్స్న చటుక్కున, ఆ అమ్మాయిని.

"మీ ఇద్దరూ ఏర్ కండిషన్డ్ థియేటర్లో ఎంతసేపున్నారు ?"

"నీకెలా తెలుసు?". అడిగింది ఆశ్చర్యంగా."

"తర్వాత ఏంచేసారు ?"

"ఎవరికీ చెప్పక. కృష్ణానది ఒడ్డుకి వెళ్ళాం. అరగంటపైనే వున్నాం ఇద్దరం."

"ఎప్పుడు మీ పెళ్ళి ?"

"చాలా తొందరలోట" చెప్పింది ఆ అమ్మాయి.

'ఇంకెంత మందితోనో" గొణుక్కుంది జ్యోత్స్న.

* * *

పువ్వు పువ్వూ చుట్టూ తిరిగి, ప్రతీ పువ్వును ఆశ్రయించి, ప్రతీ పువ్వులోని మకరందం గ్రోలే తుమ్మెద తత్వం పువ్వుకు తెలిసినా, తనని ఆశ్రయించినప్పుడు తాత్కాలికంగా మర్చిపోతుంది. అలా మరపింప చెయ్యడమే తుమ్మెద లక్షణం.

బందరు వెళ్ళాక, జ్యోత్స్న జగ్గయ్యతో తన పరిచయం అనుభవాన్ని ఓ కథగా వ్రాసింది.

ఆ కథపేరు...మగజాతికి మరోపేరు ●

